## క్లుప్తంగా

### తహసీల్దార్‌గా పుల్లారావు బాధ్యతల స్వీకరణ

**హనుమంతునిపాడు:** తహసీల్దార్‌గా వి.పుల్లారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన కనిగిరి తహసీల్దార్‌గా పనిచేస్తూ గత నెల నుంచి సెలవుపై ఉంటూ హనుమంతునిపాడు మండల తహసీల్దార్‌గా బదిలీపై వచ్చి విధుల్లో చేరారు.

### గర్భిణులకు వైద్య పరీక్షలు



గర్భిణులకు పోషకాహారం అందిస్తున్న వైద్యాధికారులు

**గుడ్లూరు:** స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షితా మాతృత్వ అభయాన్ కార్యక్రమం కింద 45 మంది గర్భిణులకు వైద్యాధికారులు మారుతీరావు, సబీహా సుల్తానాలు గురువారం వైద్య పరీక్షలు నిర్వహించారు. పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా ఉండాలంటే పోషక విలువలు ఉన్న ఆహారంగా తీసుకోవాలన్నారు. సీహెచ్‌ఓ భాస్కరరావు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

### అనారోగ్యంతో మహిళా పోలీసు మృతి



అరుణకు గౌరవ వందనం చేస్తున్న ఎస్సై ఖాదర్ బాషా

**టంగుటూరు:** మండలంలోని కొణిజేడు గ్రామ సచివాలయంలో మహిళా పోలీసుగా విధులు నిర్వహిస్తున్న పసుమర్తి అరుణ (38) అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందింది. పొందూరులోని స్వగృహంలో ఎస్సై ఖాదర్‌బాషా, పోలీసు సిబ్బంది, కొణిజేడు సచివాలయ సిబ్బంది ఆమె భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సై ఖాదర్‌బాషా గౌరవ వందనం చేశారు.

### సుబ్రహ్మణ్యంను పరామర్శించిన ఎమ్మెల్యే బుర్రా

**వెలిగండ్ల:** వైఎస్సార్ సీపీ జేసీఎస్ మండల కన్వీనర్ పొల్లా సుబ్రహ్మణ్యం కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు ఆస్పత్రిలో చికిత్స పొందారు. అనారోగ్యం నుంచి కోలుకొని ఇటీవల వెలిగండ్ల వచ్చారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ గురువారం వెలిగండ్లకు వచ్చి పొల్లా సుబ్రమణ్యంను కలసి ఆరోగ్య పరిస్థితుల గురించి అడిగితెలుసుకున్నారు. అన్ని విధాలా తన సహకారం అందచేస్తానని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ భరోసా ఇచ్చారు. ఈయన వెంట కనిగిరి మున్సిపల్ చైర్మన్ షేక్‌అబ్దుల్ గఫార్, వెలిగండ్ల సర్పంచ్ టి.సురేష్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు ఉన్నారు.

### రాయితీ శనగ విత్తనాలు పంపిణీ

**కందుకూరు రూరల్:** మండలంలోని కొండముడుసుపాలెం రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎంపీపీ ఇంటూరి సుశీల చేతులు మీదుగా గురువారం శనగ విత్తనాలు పంపిణీ చేశారు. ఉద్యాన సహాయకురాలు ఎల్.రమాదేవి, రైతులు పాల్గొన్నారు.

### దోమల నివారణకు ఫాగింగ్

**సింగరాయకొండ:** ప్రజల ఆరోగ్యరక్షణే ధ్యేయంగా గ్రామ పంచాయతీలో దోమల బెడద నివారణకు ఫాగింగ్ కార్యక్రమం చేపట్టినట్లు సింగరాయకొండ సర్పంచ్ తాటిపర్తి వనజ అన్నారు. శుక్రవారం మాట్లాడుతూ మొదటగా సుందర్ నగర్ నుంచి ప్రారంభించామని వివరించారు. జాన్ కిషోర్, సవళం కోటేశ్వరరావు, తాటిపర్తి ప్రణయ్, పంచాయతీ సిబ్బంది రామయ్య, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

### ఆర్టీసీ సేవలు వినియోగించుకోవాలి

**గిద్దలూరు రూరల్:** కార్తీక మాసంలో ఆర్టీసీ సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డిపో మేనేజర్ చంద్రశేఖర్ అన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్తీక మాసంలో ప్రతి ఆదివారం పంచారామాలకు డిపో నుంచి ప్రత్యేక బస్సు వెళ్లనున్నట్లు తెలిపారు. దీనికి సంబంధించి ఒక్కొక్కరికి రూ.2200 చొప్పున టిక్కెట్ చెల్లించాల్సి ఉంటుందన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా అరుణాచలం పుణ్యక్షేత్రానికి వెళ్లేందుకు రూ.2500 చొప్పున ప్రత్యేక బస్సులు నడుపుతామన్నారు.

### ఎమ్మెల్యే సొంత నిధులతో బోర్లు

**మార్కాపురం రూరల్:** మండలంలోని దరిమడుగులో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో గ్రామస్తులు సమస్యను ఎమ్మెల్యే కేపీ నాగార్జున రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి తన సొంత నిధులతో గురువారం ఉదయం 10 లక్షల రూపాయల వ్యయంతో గ్రామంలో 5 తాగునీటి బోర్లు వేయించారు. మాజీ జెడ్పీటీసీ జవ్వాజి వెంకటరంగారెడ్డి ఆధ్వర్యంలో బోర్లు ఏర్పాటు చేశారు.

# ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు

- ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్
- పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేసుకోవాలి



కనిగిరిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్



సింగరాయకొండలో సర్పంచ్ వనజ, సామంతుల రవికుమార్ రెడ్డి



ఉలవపాడు: డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మహీధర్ రెడ్డి

**కనిగిరి రూరల్:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అమలు చేసిన సంక్షేమ పథకాలతో ప్రతి ఇంట్లో సంక్షేమ కాంతులు విరజిల్లుతున్నాయని ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. కనిగిరి మున్సిపాలిటీలోని 1వ సచివాలయంలో, చాకిరాల సచివాలయంలో జరిగిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని మాట్లాడారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిదేనన్నారు. తొలుత ఆయా సచివాలయ ప్రాంతాల్లో పార్టీ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్, ఎంపీపీ దంతులూరి ప్రకాశం, కుందురు తిరుపతిరెడ్డి, సర్పంచ్ మందా అరవిందా లూకా, కె.వెంకటేశ్వరరెడ్డి, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్, ఆర్ మాణిక్యరావు, పార్టీ పట్టణ, మండల అధ్యక్షుడు ఎస్ రంగనాయకులరెడ్డి, సంగు సుబ్బారెడ్డి, స్థానిక కౌన్సిలర్లు రామనబోయిన శ్రీను, జేసీఎస్ కన్వీనర్లు వేల్పుల వెంకటేశ్వర్లు, అట్లా రామచంద్రారెడ్డి, కమిషనర్ నారాయణరావు, ఎంపీడీఓ మల్లికార్జునరావు పాల్గొన్నారు.

**పొన్నలూరు:** రాష్ట్రంలోని పేద ప్రజల అభ్యున్నతకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న పథకాలతో జీవన భరోసా కల్పిస్తున్నారని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు పేర్కొన్నారు. పొన్నలూరులో గురువారం నిరనిర్వహించిన కార్యక్రమంలో పల్లపోలు బాలకోటిరెడ్డి, పల్నాటి వెంకటేశ్వరరెడ్డి, పిల్లి తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ కల్పన, ఎంఈఓ రవిచంద్రబాబు, కంచర్ల రవణయ్య, గొల్లపూడి రవణయ్య, గడ్డం ప్రసాద్ పాల్గొన్నారు.

**పామూరు:** సీఎం వైఎస్ జగనన్న పాలనలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఎంపీపీ గంగసాని లక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి అన్నారు. ఒకటవ సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. అర్హతే ప్రామాణికంగా పథకాలు అందించారు కాబట్టే రాష్ట్రానికి మళ్లీ సీఎంగా జగనే కావాలన్నారు. సచివాలయ పరిధిలో గడిచిన నాలుగున్నరేళ్ల కాలంలో 9875 మందికి వివిధ పథకాల రూపంలో రూ.32 కోట్ల లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలో జెండాను ఆవిష్కరించారు. ఈఓఆర్డీ శ్రీనివాసులు, పార్టీ యూత్ మండల అధ్యక్షుడు యాదాల సాయికిరణ్, సర్పంచ్ రాగమ్మ, కోఆప్షన్ నాయబ్‌రసూల్, మాజీ వైస్ ఎంపీపీ పువ్వాడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

**హనుమంతునిపాడు:** స్థానిక సచివాలయంలో గురువారం ఎంపీపీ గాయం సావిత్రి అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న 33 సంక్షేమ పథకాలు ఆవిష్కరించారు. ఎంపీపీ గాయం సావిత్రి, మండల వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డిలు మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులకు పథకాలు అందుతున్నాయన్నారు. ఏఓ క్రిష్టారావు, గ్రామ సర్పంచ్ కత్తిరాజారావు, ఈఓఆర్డీ షేక్ షెరీఫ్, పంచాయతీ సంఘ అధ్యక్షులు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు భవనం క్రిష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పీసీపల్లి:** మండలంలోని పెదచెర్లోపల్లి సచివాలయంలో గురువారం ఏపీ వై నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి నాలుగున్నరేళ్లలో పథకాల లబ్ధిదారుల వివరాలను తెలియజేసే పైలాన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ అత్యాల జపన్య, జెడ్పీటీసీ పెద్ది రెడ్డి లక్ష్మీకాంతం ఓకేరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ శీలం సుదర్శనం, ఎంపీడీఓ శ్రీనివాసులరెడ్డి, ఈఓఆర్డీ నాగమల్లేశ్వరి, సర్పంచ్ తాళ్లూరి మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

**సీఎస్‌పురం (పామూరు):** ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తోందని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, మండల ప్రత్యేకాధికారి విద్యాసాగర్ అన్నారు. స్థానిక ఒకటవ సచివాలయ పరిధిలో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ నిర్వహించారు. ఈసందర్భంగా సచివాలయ పరిధిలో లబ్ధిదారులు గత నాలుగున్నరేళ్లలో పొందిన లబ్ధి వివరాలతో కూడిన బోర్డును ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, ఎంపీడీఓ రామచంద్రరావు, జేసీఎస్ మండల కన్వీనర్ బైరెడ్డి తిరుపతిరెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు అటేలయ్య తదితరులు పాల్గొన్నారు.

**ఉలవపాడు:** ప్రజలు జగన్ వెంటే ఉన్నారని కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధరరెడ్డి అన్నారు. ఉలవపాడు 1వ సచివాలయ పరిధిలో జరిగిన ఏపీ కి జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడారు. జగన్ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలు, పేదలను ఆర్థికంగా ఎదిగేలా చేస్తున్నారని దీనిని ధనిక కుటుంబాలు ఓర్చుకోవడం లేదన్నారు. పేదలకు జగన్ ముఖ్యమంత్రిగా ఉండడం అవసరం అన్నారు. బహిరంగంగా లబ్ధిదారుల వివరాలు పెట్టి లోటుపాట్లు అడిగే ధైర్యం ఉన్న నాయకుడు జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. అనంతరం లబ్ధిదారుల వివరాల డిస్‌ప్లే బోర్డును, పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎంపీడీఓ చెంచమ్మ, తహసీల్దార్ బ్రహ్మయ్య, వైస్ ఎంపీపీలు సయ్యద్ ఫజుల్, దాసరి రమణయ్య, సర్పంచ్ నాగలక్ష్మి, జేసీఎస్ కన్వీనర్ ధనకోటేశ్వరరావు, మండల కన్వీనర్ పోతురాజు, రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు రామాల శింగారెడ్డి, మండల కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాషా, మాజీ జెడ్పీటీసీ కోటిలింగం, వైద్యశాల కమిటీ సభ్యులు బ్రహ్మయ్య, సచివాలయ కన్వీనర్ భీమయ్య, పార్టీ పట్టణ కన్వీనర్ కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

**కందుకూరు రూరల్:** పట్టణంలోని టెక్కిలిపాలెంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. నేతలు ఎస్‌కే.రఫీ, ముప్పవరపు కిషోర్, జాజుల కోటేశ్వరరావు, బాబు, పాశం కొండయ్య, బ్రహ్మనందం, గణేషం గంగిరెడ్డి, షేక్ మల్లిక, వేముల రాము, మోసా, ఖాదర్‌బాషా, ఆరూన్, కామాక్షినాయుడు, ప్రసాద్, మురారిశెట్టి శ్రీకాంత్, పబ్బిశెట్టి శివ, మాబాషా, ఆదిలక్ష్మి, నగళ్ల నారయ్య, బిహారి, రహీమ్, దాసరి సురేష్ పాల్గొన్నారు. అలాగే మండల జేసీఎస్ కన్వీనర్ చీమల వెంకట రాజా మాట్లాడుతూ నాలుగేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం అందించినన్ని సంక్షేమ పథకాల్లో ఏ ప్రభుత్వంలో అందించలేదన్నారు. గంగవరపు చిన వెంకట్రావు, జెడ్పీటీసీ, ఎంపీపీ ప్రతినిధులు తొట్టెంపూడి శ్రీనివాసులు, ఇంటూరి మాధవరావు, కొండికందుకూరు, మహదేవపురం సర్పంచ్‌లు కుమ్మర బ్రహ్మయ్య, నాయకులు నర్రా వెంకటేశ్వర్లు, గుళ్లా శ్రీనివాసరావు, బి.రోజాబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పల్లెకు పోదాం కార్యక్రమాన్ని మండలంలోని మహదేవపురం సచివాలయం వద్ద గురువారం నిర్వహించారు. ఎంపీడీఓ పి.విజయశేఖర్, ఈఓపీఆర్డీ చంద్రసేన్, కార్యదర్శి విజయ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**వలేటివారిపాలెం:** మండల కేంద్రమైన వలేటివారిపాలెం సచివాలయంలో జగనన్న ఎందుకు కావాలంటే, మా నమ్మకం నువ్వే జగన్ కార్యాక్రమాలు ఎంపీడీఓ షేక్ రఫీక్ అహ్మద్ అధ్యక్షతన జరిగింది. ముందుగా రాష్ట్ర సంక్షేమ పథకాల బోర్డును ప్రజా ప్రతినిధులు అధికారులు ఆవిష్కరించారు. ఎంపీపీ మౌనిక మాట్లాడారు. సచివాలయం నుంచి గ్రామ బస్టాండ్ కూడలి వరకు ప్రజా ప్రతినిధులు ర్యాలీగా వచ్చి సంక్షేమ పథకాల పుస్తకాలు ప్రజలకు అందజేశారు.

**లింగసముద్రం:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించిన ఏకైక ప్రభుత్వం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వమని ఎంపీపీ పెన్నా క్రిష్ణయ్య, జెడ్పీటీసీ డా.చెన్ను నళినీపద్మ అన్నారు. గురువారం లింగసముద్రం సచివాలయం-1లో సంక్షేమ పథకాల కేలండర్‌ను ప్రదర్శించారు. పి.తిరపతిరెడ్డి, వి.క్రిష్టారెడ్డి, షేక్ షఫి, సర్పంచ్ పులి పెదరాఘవులు, ఏఓ కట్టా శ్రీనివాసులు పాల్గొన్నారు.

**గుడ్లూరు:** మండల కేంద్రంలోని 1 వ సచివాలయ పరిధిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డును ఎంపీపీ పులిరమేష్, జెడ్పీటీసీ కోర్సిపాటి బాపిరెడ్డి, ఎంపీడీఓ రాజశేఖరరావు, మండల కన్వీనర్ కె.కృష్ణయాదవ్, జేసీఎస్ కన్వీనర్ కిశోర్, గ్రామ సర్పంచ్ పాలకీర్తి శంకర్ గురువారం ఆవిష్కరించారు. ఈఓపీఆర్డీ వెంకటేశ్వరరావు, బిళ్లా రమణయ్య, ఏఓ రవికుమార్, కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు.

**సింగరాయకొండ, టంగుటూరు, కొండపి:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల లబ్ధి చేకూర్చడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎంపీడీఓ షేక్ జమీ ఉల్లా అన్నారు. మండల కేంద్రంలోని గ్రామ సచివాలయం-1 లో గురువారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో మాట్లాడారు. గ్రామ సర్పంచ్ తాటిపర్తి వనజ మాట్లాడుతూ పలు పథకాల ద్వారా సుమారు 29 కోట్ల రూపాయల లబ్ధిని సీఎం జగన్ చూపించారన్నారు. వైస్ ఎంపీపీ, పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్ రెడ్డితో కలిసి పట్టికను ఆవిష్కరించారు. వైస్ ఎంపీపీ షేక్ షకీల, ఎంపీటీసీ సోమిశెట్టి వాసవి, ఉప సర్పంచ్ షేక్ కరిముల్, పామర్తి మాధవరావు, ఈఓఆర్డీ సుధాకర్, ఏపీఎం డి. జయరాజ్, ఏపీఓ సి.హెచ్. వి సుధాకరరావు, కార్యదర్శి కోటేశ్వరరావు, షేక్ పటేల్, షేక్ సలీం బాషా పాల్గొన్నారు. టంగుటూరు గ్రామ సచివాలయం-1 లో జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, మండల అధ్యక్షుడు మల్లవరపు రాఘవరెడ్డి, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, ఎంపీడీఓ రత్నజ్యోతి, ఎంబీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పుట్టా వెంకట్రావు, ఎంపీటీసీ ప్రభుదాస్, బొడ్డు వాసంతి, ఏఎంసీ డైరెక్టర్లు కొమ్ము సురేంద్ర, టంగుటూరు రామకృష్ణ పాల్గొన్నారు. కొండపి సచివాలయం-1లో కార్యక్రమం నిర్వహించారు. కోటిలింగయ్య, మురళి, శేఖర్‌రెడ్డి, చిన్నబ్బాయి, ప్రసాదు, హరినారాయణ, చిన్న వసంతరావు పాల్గొన్నారు.

**వెలిగండ్ల:** స్థానిక సచివాలయంలో గురువారం ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమం సర్పంచ్ తాతపూడి సురేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మాజీ సభ్యులు రామన తిరుపతిరెడ్డి, ఎంపీపీ రామన మహాలక్ష్మి, ఎంపీడీఓ టి.సుకుమార్, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు వై నాగూర్‌యాదవ్, టి దేవసహాయం, వెలిగండ్ల, హుస్సేన్‌పురం ఎంపీటీసీ చిలకల వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

**జరుగుమల్లి:** మండల కేంద్రంలో నిర్వహించారు. మాజీ ఎంపీపీ బెల్లం సత్యన్నారయణ, జడా రిచర్డ్స్, తాటికొండ రామచంద్రరావు, దుంపా అనిల్ కుమార్ రెడ్డి, సర్పంచ్ కసుకుర్తి పున్నారావు, వైస్ ఎంపీపీ పులి భిక్షాలు, ఎంపీడీఓ కె.జలజాక్షి, మారెడ్డి జయరామిరెడ్డి, ప్రశాంతరెడ్డి పాల్గొన్నారు.

**మద్దిపూడి:** ఎంపీపీల సంఘం జిల్లా అధ్యక్షుడు, మద్దిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి మాట్లాడారు. ఎంపీడీఓ ఎస్. సుదీపా, సర్పంచ్ కె. భాస్కర్, పంచాయతీ కార్యదర్శి శ్రీను, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయ సేవలు సద్వినియోగం చేసుకోండి

- జడ్జి భరత్‌చంద్ర



మాట్లాడుతున్న జడ్జి భరత్‌చంద్ర

**కనిగిరి రూరల్:** న్యాయ సేవాధికార సంస్థ ఉచిత న్యాయ సేవలను అందిస్తోందని, అందరూ సద్వినియోగం చేసుకోవాలని కనిగిరి జూనియర్ సివిల్ కోర్టు జడ్జి కె.భరత్‌చంద్ర అన్నారు. జాతీయ న్యాయసేవల దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్థానిక కోర్టు ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించారు. సందర్భంగా జడ్జి కె.భరత్‌చంద్ర మాట్లాడుతూ ప్రజలు ప్రశాంత వాతావరణంలో జీవనం కొనసాగించాలన్నారు. చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కల్గి ఉండాలన్నారు. ఉచిత న్యాయ సహాయం అందించడం, న్యాయపరమైన విషయాల్లో ప్రజలకు అవగాహన కల్పించడం, లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన కేసులు పరిష్కరించడం న్యాయ సేవాధికార సంస్థ పని అని తెలిపారు. ప్రభుత్వ శాఖల సహకారంతో న్యాయవాదులు, పారాలీగల్ వలంటీర్లు, సిబ్బంది గ్రామీణ ప్రాంతాల్లో విజ్ఞాన సదస్సులు నిర్వహించి, ప్రజలను చైతన్యపరచాలన్నారు. అసంఘటిత కార్మికుల చట్టాలపై అవగాహన కల్పించారు. డిసెంబర్ 9న జరిగే జాతీయ మెగా లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పాశం పిచ్చయ్య, మున్సిపల్ చైర్మన్, న్యాయవాది ఎస్‌కే అబ్దుల్ గఫార్, న్యాయవాదులు ఎస్‌కే మహ్మద్ వలి, అచ్చాల ఆది నర్సారెడ్డి, ప్రఫుల్లా కుమార్, ఎం చంద్రబాబు, కంచర్ల శ్రీనివాసులు, ఎస్‌కే సుమైర్, న్యాయవాదుల గుమస్తాలు, పారా లీగల్ వలంటీర్లు పాల్గొన్నారు.

## ఉపాధి పనులు పారదర్శకంగా చేపట్టాలి



పొన్నలూరులో ప్రజావేదికను నిర్వహిస్తున్న పీడీ శీనారెడ్డి

**పొన్నలూరు:** గ్రామాల్లో చేపట్టే ఉపాధి పనులను ఎలాంటి అవకతవకలకు పాల్పడకుండా పారదర్శకంగా చేయించాలని డ్వామా పీడీ శీనారెడ్డి పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో గురువారం ఎంపీడీఓ బి. కల్పన అధ్యక్షతన 2022–23 ఆర్థిక సంవత్సరాల్లో జరిగిన ఉపాధి హామీ పనులకు సంబంధించి సామాజిక తనిఖీపై ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధిహామీ, పంచాయతీరాజ్, హౌసింగ్, పశుసంవర్ధక శాఖ, సెర్ప్, వాటర్‌షెడ్ శాఖలకు సంబంధించి ఖర్చు చేసిన రూ, 10.54 కోట్ల నిధులపై తనిఖీ నిర్వహించారు. పీడీ మాట్లాడుతూ మండలంలో చేపట్టిన ఉపాధి పనుల్లో చిన్న చిన్న మస్టర్ పొరపాట్లు తప్ప ఎలాంటి అవకతవకలు జరగలేదన్నారు. జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు, ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, డీపీఓ ఝాన్సీరాణి, ఏపీఓ మాచర్ల, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## 12న పెయింట్ వర్కర్స్ అభినందన సభ



మాట్లాడుతున్న నాయకులు

**కందుకూరు రూరల్:** ఏఐటీయూసీ అనుబంధ పెయింట్ వర్కర్స్ యూనియన్ ఆత్మీయ సమ్మేళనం ఈ నెల 12వ తేదీ కందుకూరులోని సీపీఐ కార్యాలయంలో నిర్వహిస్తామని యూనియన్ అధ్యక్షులు జె.రవి తెలిపారు. ఏఐటీయూసీ నాయకులు పి.బాలకోటయ్య, వై.ఆనందమోహన్ మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల సమస్యలు అనేక ఉన్నాయని వాటి పరిష్కారం దిశగా ఏఐటీయూసీ త్వరలో కార్యాచరణ రూపొందించుకుంటామన్నారు. బిత్రా శ్రీను, మాలకొండయ్య, పవన్, రోజా పాల్గొన్నారు.

## సమస్యలు దశల వారీగా పరిష్కరించాలి

**రాచర్ల:** మండల సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు లేవనెత్తిన వివిధ సమస్యలను మండల అధికారులు దశల వారీగా పరిష్కరించాలని ఎంపీపీ షేక్ ఖాశింబీ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సాయంత్రం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్అండ్‌బీ, రెవెన్యూ అధికారులు ప్రజాప్రతినిధుల సమస్యలను పరిష్కరించడంతో పూర్తిగా విఫలమవుతున్నారని, లంచాలు లేనిదే ఏ ఒక్క పనీ ముందుకు సాగడం లేదని సర్వసభ్య సమావేశం జరుగుతున్న సమయంలో చినగానిపల్లె సర్పంచ్ పగడాల రమేష్‌తో పాటు కాలువపల్లె సర్పంచ్ మీనిగ నారాయణమ్మ, అనుములపల్లె ఎంపీటీసీ యేలం రాజేశ్వరి కొంత సమయం వరకూ నేలపై కూర్చుని నిరసన వ్యక్తం చేశారు. కాలువపల్లె జగనన్న కాలనీలో కరెంటు సరఫరా విద్యుత్ అధికారులు ఇవ్వడం లేదని కాలువపల్లె సర్పంచ్ మీనిగ నారాయణమ్మ సభ దృష్టికి తీసుకొచ్చారు. సత్యవోలులో ట్రాన్స్‌ఫార్మర్ సక్రమంగా లేకపోవడంతో నివాస గృహాల్లోకి రెండు ఫేసులు కరెంటు సరఫర కావడంతో గృహ పరికరాలు కాలిపోతున్నాయని సత్యవోలు సర్పంచ్ బాలీశ్వరమ్మ సభలో మాట్లాడి అనంతరం అర్జీ అందజేశారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ సర్వసభ్య సమావేశాల్లో ప్రజాప్రతినిధులు అడిగే వివిధ సమస్యలను అధికారులు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

### జహంగీర్ బాషా మృతికి సంతాపం

**కందుకూరు రూరల్:** పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద గత కొన్ని సంవత్సరాలుగా స్వీట్ షాపు నిర్వహిస్తున్న షేక్ జహంగీర్ బాషా మృతి పట్ల ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి గురువారం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంచి మనసున్న మనిషి, తన రుచికరమైన స్వీట్ల తోటి కందుకూరు పట్టణ ప్రజలకు చేరువైన వ్యక్తి షేక్ జహంగీర్‌బాషా ఆకస్మిక మరణం ఎంతో బాధ కలిగించిందన్నారు.

### మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

**పొన్నలూరు:** మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఎంఆర్సీ భవనంలో గురువారం పలు పాఠశాలలకు వంట పాత్రలను అందజేశారు. ఎంపీపీ కొండాబత్తిన మాధవరావు, జేసీఎస్ మండల కన్వీనర్ పిల్లి తిరుపతిరెడ్డి, ఎంఈఓలు రవిచంద్రబాబు, హరిబాబు పాల్గొన్నారు.

### ఇద్దరు ఫీల్డ్ అసిస్టెంట్లు సస్పెన్షన్

**కొండపి (సింగరాయకొండ):** మండలంలోని కె. ఉప్పలపాడు, చోడవరానికి చెందిన ఇద్దరు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లను సస్పెండ్ చేసినట్లు ఏపీఓ మహాలక్ష్మి తెలిపారు. మండలంలోని కె. ఉప్పలపాడుకు చెందిన కె. అంజిరెడ్డి, చోడవరం గ్రామానికి చెందిన శ్రీకాంత్‌ను సస్పెండ్ చేసి షోకాజ్ నోటీసులు ఇచ్చినట్లు వివరించారు. వీరిద్దరు ప్రభుత్వ విధులు సక్రమంగా నిర్వహించటం లేదని, మీటింగులకు హాజరు కావటం లేదనే కారణాలతో చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

### గ్రామ సభ వాయిదా

**కొండపి (సింగరాయకొండ):** మండలంలోని ముప్పవరం గ్రామ సచివాయం వద్ద శుక్రవారం ఉపాధి గ్రామ సభ వాయిదా వేసినట్లు ఏపీఓ మహాలక్ష్మి గురువారం తెలిపారు. తదుపరి సభ నిర్వహణ తెలియజేస్తామన్నారు.

## ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులు దూరం



ర్యాలీనిర్వహిస్తున్న ఆయుర్వేద డాక్టర్, విద్యార్థులు

**సీఎస్‌పురం (పామూరు):** ఆయుర్వేద వైద్యంతో దీర్ఘకాలిక వ్యాధులను దూరంగా ఉంచవచ్చని ప్రభుత్వ ఆయుర్వేర వైద్యశాల డాక్టర్ గద్దే యేడుకొండలు అన్నారు. మండలంలోని కేవీ.నర్సయ్యనగర్‌లో గురువారం కదిరి వెంటక నరసయ్య, లక్ష్మమ్మ జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాల ప్లస్‌లో జాతీయ ఆయుర్వేద దినోత్సవం (ధన్వంతి జయంతి) సందర్భంగా ఆయుర్వేదిక మందులు, హెర్బల్‌ప్లాంట్లు నాటడం వల్ల ఉపయోగాలను వివరించి అవగాహన ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌యం తిరుపతయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులు, పశుపోషకులకు దన్నుగా ఆర్బీకేలు



మెడికల్‌నిల్వ ఫ్రిజ్‌ను ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ, వైస్ ఎంపీపీ

**సీఎస్‌పురం (పామూరు):** రైతుభరోసా కేంద్రాలు రైతులకు పశుపోషకులకు అండగా నిలుస్తున్నాయని జెడ్పీటీసీ మేకల శ్రీనివాసులు, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఉప్పలపాడు రైతుభరోసా కేంద్రంలో గురువారం ప్రభుత్వం నుంచి వచ్చిన ఫ్రిజ్‌ను వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువులకు సకాలంలో వైద్యం అందించేందుకు మొబైల్ వాహనాన్ని ఏర్పాటు చేసిందని, పశువులకు వేసే వ్యాక్సిన్లు పాడై పోకుండా నిల్వ చేసేందుకు ఫ్రిజ్‌లు కూడా ఇచ్చారన్నారు. నాయకులు పాలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, దుగ్గిరెడ్డి జయరెడ్డి, సిద్దు వెంకటరెడ్డి, సర్పంచ్ ఎంబడి ప్రవీణ్‌కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ఇండ్ల బాలయ్య, ఆర్బీకే సిబ్బంది, పలువురు పాల్గొన్నారు.

## ఘనంగా గంధ మహోత్సవం



దర్గాలో ప్రత్యేక పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బుర్రా

**కనిగిరి రూరల్:** పట్టణంలో 9వ వార్డులోని ముగ్గుబావి వీధిలోని హజరత్ మహబూబ్ సుభాని గంధ మహోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఉరుసు సందర్భంగా హజరత్ దర్గాను సుందరంగాతీర్చిదిద్దారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దర్గాను దర్శించుకుని విశిష్ట పూజలు చేశారు. గంధమహోత్సవం సందర్భంగా దర్గాలో ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్ యాదవ్, మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్‌లు విశిష్ట పూజలు చేశారు. ఎమ్మెల్యే బుర్రా, చైర్మన్ గఫార్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం దర్గా కమిటీ, స్థానిక నాయకులు ఎమ్మెల్యే బుర్రాను సన్మానించారు. దర్గా కమిటీని ఎమ్మెల్యే బుర్రా సన్మానించారు.

## నాణ్యత పై దృష్టి పెట్టాలి



కలెక్షన్ సెంటర్ పరిశీలిస్తున్న ఏడీ వెంకటేశ్వర్లు

**ఉలవపాడు:** రైతులు ప్రధానంగా పంట నాణ్యత పై దృష్టి సారించాలని, అప్పుడు మాత్రమే అమ్మకాలు జరిగే పరిస్థితి వస్తుందని ఉద్యాన శాఖ రాష్ట్ర అడిషనల్ డైరెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. రాజుపాలెంలో నిర్మించిన సోలార్ కోల్డ్‌స్టోరేజీ, కలెక్షన్ సెంటర్‌ను గురువారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో పండ్లను తినాలంటే పురుగులు, నాణ్యతలేని పరిస్థితి దాపురించిందన్నారు. ఈగ నుంచి పంటను కాపాడుకోవాలని తెలిపారు. జిల్లా ఉద్యానశాఖాధికారి యంవీ సుబ్బారెడ్డి లింగాకర్షక బుట్టలకు సంబంధించి రసాయనాలు ఎంత మోతాదులో కలపాలో తెలియజేశారు.